
ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
ఉమ్మడి నల్గొండ జిల్లా
సోమవారం 25-05-2026 | పేజీలు :08



## సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**సూర్యాపేట మే 24:(విజన్ ఆంధ్ర)**



సంక్షేమపథకాలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంఅనిమాజీ మార్కెట్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ఫ్లైఓవర్‌కింద ఎమ్మెల్సీ, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా డిసిసి జనరల్ సెక్రెటరీ పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అల్పహార కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుములపూరి రవి డిసిసి కార్యదర్శులు నేరెళ్ల మధు, షేక్ మీరా, పోలేబోయిన లింగరాజు, గాజుల రాము, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు అనుముల పూరి రాజీవ్, జిల్లా కార్యదర్శి విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, మే 24 (విజన్ ఆంధ్ర):**



జిల్లాలో మూరోజుల పాటు ఎండ తీవ్రత మరియు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణులు, బాలింతలు చిన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు.ఉదయం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రాకూడదని తెలిపారు.దాహం వేయకపోయినా సరే తరచూ నీరు తాగుతుండాలి.మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ లవణాల మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల వడదెబ్బ బారిన పడకుండా ఉండవచ్చు.బయటకు వెళ్లేటప్పుడు కాటన్ దుస్తులు ధరించాలి. తలకు టోపీ, రుమాలు లేదా గొడుగు తప్పనిసరిగా ఉపయోగించాలి.కంట్రోల్ రూమ్ నెంబర్ 6281492368 కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.

## పూర్తి పారదర్శకంగా ఉద్యోగుల బదిలీలు



### గ్రేడ్-1,2,3 పంచాయతీ కార్యదర్శుల బదిలీలు పూర్తి

### భార్యాభర్తలు, వైద్య కేసులకు ప్రాధాన్యత

### కలెక్టర్ బి. చంద్రశేఖర్

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే 24,(విజన్ ఆంధ్ర)**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు.ఆదివారం ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన గ్రేడ్-1,గ్రేడ్-2, గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శుల బదిలీల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా బదిలీల ప్రక్రియపై పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ క్షుణ్ణంగా వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం బదిలీలకు అర్హత ఉన్న ఉద్యోగుల జాబితాను రూపొందించామని,వారు ఇచ్చిన ఆప్షన్స్ ప్రకారం ప్రత్యేక కేటగిరీలకు ప్రాధాన్యత ఇస్తూ బదిలీలు చేపట్టినట్లు వెల్లడించారు. జిల్లాలోని అన్ని శాఖలలో బదిలీలను పూర్తి పారదర్శకంగా,నియమ నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నామని తెలిపారు. బదిలీల సందర్భంగా భార్యాభర్తల కేసులు,వైద్య కారణాలు,ఇతర అన్ని రకాల కేటగిరీలను పరిగణనలోకి తీసుకొని బదిలీలు చేపట్టామని, ఎలాంటి బంధుప్రీతి,ఆశ్రిత పక్షపాతం లేకుండా పూర్తి పారదర్శకంగా బదిలీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.అదే విధంగా పంచాయతీ కార్యదర్శుల బదిలీలను సైతం చేపట్టినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా పరిషత్‌లో నిర్వహించిన ఉద్యోగుల బదిలీల ప్రక్రియకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. జడ్పీసీఓ ప్రేమ్ కరణ్ రెడ్డి పాల్గొన్నారు.

## వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

### కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ లేకుండా మిల్లులకు తరలించాలి

### పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో వీడియో కాన్ఫరెన్స్

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే 24,(విజన్ ఆంధ్ర)**



కొనుగోలు చేసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మిల్లులకు తరలించి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వ లేకుండా క్లోజ్ చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగస్వాములైన అధికారులను ఆదేశించారు.ఆదివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రతో కలిసి ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు,అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వరరావు,జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షించారు.నల్గొండ జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ముందే సిద్ధం చేసుకున్న కార్యాచరణ ప్రణాళిక ప్రకారం రానున్న 6-7 రోజుల్లో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతిరోజు ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించడంతో పాటు సంబంధిత అధికారులతో సమీక్షించి,మిల్లుల వద్ద తక్షణమే ధాన్యం అన్లోడింగ్ చేసుకునేలా చర్యలు తీసుకుంటామని (మిగతావార్త 2వ పేజీలో )

## హుజూర్‌నగర్‌లో బూడిద భూతం!

### ఉక్కిరిబిక్కిరి అవుతున్న జనం

### నియంత్రణలో మిల్లర్ల నిర్లక్ష్యం

### రోగాల బారిన పడుతున్న కాలనీల ప్రజలు



**హుజూర్‌నగర్, మే 24 (విజన్ ఆంధ్ర ):**

హుజూర్‌నగర్‌పట్టణ ప్రజలను రైస్ మిల్లుల నుండి వెలువడుతున్న బూడిద ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. పట్టణంలోని తూర్పు దిశలో ఉన్న రైస్ మిల్లుల నుండి భారీగా వస్తున్న బూడిద ధూళి కారణంగా పలు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. (మిగతావార్త 2వ పేజీలో )

## పేదల సొంతింటి కలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం

దామరచర్ల, మే 24 ( విజన్ ఆంధ్ర)



దామరచర్ల మండలం లోని నర్సాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశ కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్యే బతుల లక్ష్మారెడ్డి ,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి పాల్గొన్నారు. లబ్దిదారుల తో కలిసి రిబ్బన్ కట్ చేసి ఇళ్ళ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ వారి కుటుంబాలలో ఆనంధాలు చూస్తుంటే ప్రజా ప్రభుత్వం లో భాగ స్వామిని అయినందుకు గర్వంగా ఉందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే నిరుపేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక వినూత్న పథకాలను అమలు చేస్తూ.. పేదల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారన్నారు ప్రజా ప్రభుత్వానికి పేద ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని. అనునిత్యం మీకు అండగా ఉంటామని అన్నారు. లబ్ధి దారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల సొంత ఇంటికలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ కి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత..

నూతనకల్, మే 24 (విజన్ ఆంధ్ర)



మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన దాసరోజు శివకోటయ్య చారి ఇటీవల మృతిచెందగా తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఒక క్వీం టా బియ్యాన్ని ఆదివారం ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జటంగి సరిత కృష్ణ , మాజీ సర్పంచ్ కొచ్చర్ల బాబు,మాజీ వార్డు సభ్యులు గాజుల ఉపేందర్,రైతు సమితి మాజీ కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు,కొరివి సైదులు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న,నాయకులు నెల్లుట్ల వీరస్వామి,కంది ప్రసాద్, బయ్య దేవయ్య,బంటు సంతు, బొడ్డు వెంకటేష్ ,ఏర్పుల రంగయ్య, గాజోని గంగయ్య, జటంగి శ్రీను,బొడ్డు సైదులు, గాజుల సుదర్శన్,బాలయ్య, యాదగిరి,బిక్షం,సైదులు, వీరయ్య,ప్రవీణ్,విజయ్ కుమార్, దుర్గయ్య,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం

బీబీనగర్, మే 24 ( విజన్ ఆంధ్ర )



రుద్రవల్లి గ్రామంలో యాదవుల సంఘంఆధ్వర్యంలో జరగుతున్న మైలారం భ్రమరాంబ కేతమ్మ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ లి ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరళ అశోక్ రెడ్డి గ్రామ పాలకవర్గ సభ్యులు యాదవ సంఘం నాయకులు గ్రామ పెద్దలు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి ( కొత్తగూడెం జంక్షన్ ) వద్ద అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని వినతి

భూదాన్ పోచంపల్లి మే 24 విజన్ ఆంధ్ర :



హైదరాబాద్ విజయవాడ ప్రధాన రహదారి పోచంపల్లి కొత్తగూడెం జంక్షన్ వద్ద అండర్ పాస్ సౌక ర్యంలేకపోవడంతోస్థానిక ప్రజ లు, రైతులు, విద్యార్థులు, ఉద్యో గస్తులు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బం దులుఎదుర్కొంటున్నారు. ముఖ్యం గా రైల్వే క్రాసింగ్ వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అత్యవ సర సమయాల్లో అంబులెన్స్‌లు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే ఉద్యోగస్తులు, వ్యవసాయ పనుల కోసం వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారు.హైదరాబాద్ విజయవాడ ప్రధాన రహదారి కావడంతో ప్రతినిత్యం అనేక వాహనాలు వెళుతూ ఉం టాయి క్రాసింగ్ లేకపోవడం చేత ప్రజలు వాహదారులు వేచి చూసి వెళ్లాల్సి వస్తుంది అనేక సందర్భాలలో ప్రమా దాలు జరిగి ప్రాణాలు కోల్పో యిన సంఘటనలు అనేకం ప్రమాదాలను నివారించేందుకు కొత్తగూడెం వద్ద వెంటనే అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు ఎంతో కాలంగా కోరుతున్నారు. ఈ సమస్యను ఈరోజు గౌరవ ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఆయన స్పందిస్తూ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రజలకు ఉపయోగపడే విధంగా వద్ద అండర్ పాస్ నిర్మాణం కొత్తగూడెం పోచంపల్లి వఇ రోడ్ లో జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మధు హత్యతో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు

## డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య

సూర్యాపేట, మే 24 (విజన్ ఆంధ్ర):



బిఆర్ఎస్ నాయకుడు చింతలపాటి మధు హత్యతో కాంగ్రెస్ కి ఎలాంటి సంబంధం లేదని విచారణను ప్రభావితం చేసేందుకే మాజీమంత్రి జగదీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య అన్నారు.ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. హత్య రాజకీ యాల గురించి మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు గాను హాస్యాస్పదంగా ఉందన్నారు. మధు హత్య పాత కక్షలతో జరిగిందా వ్యక్తిగత కక్షలతో జరిగిందా అనేది పోలీసుల విచారణ లో తేలుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విచారణ అధికారిగా విచారణను ప్రభావితం చేయడం తగదన్నారు. హత్య రాజకీయాలను ఏనాడు కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించలేదని మూడుసార్లు ఓడిపోయినప్పటికీ మాజీ మంత్రి దివంగత రాంరెడ్డి దామోదర్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణం లో జీవిస్తున్నారని అన్నారు. మాజీమంత్రి తప్పుడు ఆరోపణలను ప్రజలు తీవ్రంగా ఖండించాలన్నారు. ఆ హత్యతో మా పార్టకి ఎలాంటి సంబంధం లేదని త్వరలోనే నిజాలు తేలుతాయి అన్నారు. మా పార్టీపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీ నాయకులపై పార్టీపై లేనిపోని నిరాధారణమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజాద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేని శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్ నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్ నాగుల వాసు, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వెన్న మధుకర్ రెడ్డి, మద్దెబోయిన శ్రీనివాస్, గడ్డం వెంకన్న, పడిదల రవి, అక్కేనపల్లి జానయ్య, అన్నమయ్య రాము, నరేందర్ నాయుడు, కోడి వెంకటయ్య, బొప్పాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

పౌరసరఫరాల శాఖ మంత్రికి తెలియజేశారు.అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం మొత్తాన్ని వారం రోజుల్లో పూర్తిస్థాయిలో మిల్లులకు తరలించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్లోజ్ చేయాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు పంపించాలని,మిల్లర్లు వెంటనే ధాన్యాన్ని దించుకోవాలని,ఏ కొనుగోలు కేంద్రంలో ధాన్యం పెండింగ్ లేకుండా చూడాలని చెప్పారు.ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ వేగవంతం చేసి రైతుల ఖాతాల్లో త్వరగా డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంతకుముందు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని,ఇంకా 8.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరగాల్సి ఉందని, అధికారులు వెంటనే కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.మిల్లర్లు,ట్రేడర్లు తాలు,తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి హెచ్చరించారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సూచించారు. వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ లేకుండా పూర్తిగా కొనుగోలు చేసి ప్రక్రియను ముగించాలని చెప్పారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,అదనపు ఎస్పీ రమేష్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల అధికారి వెంకటేష్,డీఎం రాంపతి, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో బూడిద భూతం!

కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్న మిల్లర్లు, కాలుష్య నియంత్రణ చర్యలను గాలికి వదిలేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఇళ్లలోకి దూసుకువస్తున్న కాలుష్యం..**

పడమర గాలి వీస్తుండటంతో మిల్లుల నుండి వచ్చే బూడిద నేరుగా పట్టణంపై పడుతోంది. ముఖ్యంగా శ్రీనగర్ కాలనీ, మల్లన్న నగర్, సీతారాం నగర్, టీచర్స్ కాలనీ, ఉత్తమ పద్మావతి నగర్, అడ్డరోడ్డు వంటి ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. ఇళ్ల కప్పులు, ఆవరణలే కాకుండా, వంట గదుల్లోకి సైతం బూడిద చేరుతుండటంతో ఆహార పదార్థాలు కలుషితం అవుతున్నాయి. వేసవి తాపానికి ఉపశమనం కోసం బయట కూర్చుందామన్నా వీలు లేని పరిస్థితి నెలకొంది.

**పనిచేయని స్ప్రింక్లర్లు - మిల్లర్ల నిర్లక్ష్యం..**

బూడిద బయటకు రాకుండా మిల్లుల గొట్టాల వద్ద నీటి స్ప్రింక్లర్లు ఏర్పాటు చేశామని మిల్లర్లు చెబుతున్నప్పటికీ, అవి కేవలం ప్రదర్శనకే పరిమితమ య్యాయని ఆరోపణలు వస్తున్నాయి. విద్యుత్ ఖర్చు మిగిల్చుకోవడానికో లేక నిర్లక్ష్యంతోనో వాటిని వినియోగించడం లేదని తెలుస్తోంది. రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఈ సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని హుజూర్‌నగర్ అభివృద్ధి కమిటీ నాయకులు మండిపడుతున్నారు.

**ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం..**

గాలిలో కలిసిన ఈ బూడిద వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలువురు శ్వాసకోశ ఇబ్బంది లతో పాటు చర్మంపై దురదలు, దుద్దుర్లు వస్తున్నాయని ఫిర్యాదు చేస్తున్నారు. మిల్లుల బూడిదకు తోడు, వరి కొయ్యలు కాల్చడం వల్ల వచ్చే పొగ కూడా తోడవ్వడంతో జనం నరకయాతన అనుభవిస్తున్నారు.

**అధికారులు స్పందించాలి..**

ఈ సమస్యపై ఇప్పటికే హుజూర్‌నగర్ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడికి, ఇతర మిల్లర్లకు విన్నవించినప్పటికీ ఆశించిన స్పందన కరువైంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, మిల్లుల నుండి కాలుష్యం వెలువడకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే మిల్లులపై కఠిన చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మైసమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

దామరచర్ల, మే 24 ( విజన్ ఆంధ్ర):



దామరచర్ల మండలం బాలాజీ నగర్ తండా లో ఘనంగా జరుగుతున్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి జాతరలో ఆదివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఈత సరదా విషాదంగా మారకుండ జాగ్రత్తపడుదాం

పెన్ పహాడ్, మే 24 ( విజన్ ఆంధ్ర):



ఈత సరదా విషాదంగా మాంకుండా జాగ్రత్త పడదామని పెన్ పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ అన్నారుఆదివారంఆయన మాట్లాడుతూ చిన్నచిన్న నిర్లక్ష్యాలు ప్రాణ నష్టానికి దారితీయవచ్చు తల్లి దండ్రులుతమపిల్లలను చెరువులు ,కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఉండడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి బావుల వద్దకు, చెరువులు , కాలువల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జారిగే అవకాశం ఉన్నందున అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదంగా మారకూడదని సూర్యా పేట జిల్లా పెన్ పహాడ్ ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ సూచించారు.ఈత రాని వారు బావులు, చెరు వుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్య ముగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఇట్టి విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లల యొక్క కదలి కలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు.

## కుళ్ళిపోయిన స్థితిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

మిర్యాలగూడ, మే 24,( విజన్ ఆంధ్ర ):



మిర్యాలగూడ పట్టణంలోని కలాల్వాడలో ఆదివారం గుర్తుతెలియని మృతదేహం వెలుగులోకి వచ్చి కలకలం రేపింది. వన్ టౌన్ సి ఐ ఎం. నాగ భూషణరావు తెలిపిన వివరాల మేరకు.రాజీవ్ చౌక్ సమీపంలోని బంటు పార్వతమ్మ ఇంటి పక్కగా రెండు ఇండ్ల మధ్య ఇరుక్కుని చనిపోయి పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉన్న మృతదేహం నుండి తీవ్ర దుర్గంధం వస్తుండటంతో, స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీశారు. గురుపట్టడానికి వీలు లేకుండా ఉన్న మృతదేహం వంటిపై బ్లూ కలర్ షార్ట్, మెడలో ఒక తాయిత్తు ఉండగా, వయసు సుమారు 55 60 సంవత్సరాల మధ్య ఉంట ౦ం దని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఎవరైనా మృతదేహం ఆనవాళ్లు తెలిసి ఉంటే వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని సిఐ కోరారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి, మృతుడి మరణం పై దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## దేవరకొండ మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

దేవరకొండ, మే 24 (విజన్ ఆంధ్ర):



దేవరకొండ మండలంలో సోమవారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన నున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్లో కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ, 11.00 గంటలకు దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామంలో ఆహార ధాన్యాల నిల్వ గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన అనంతరం 11:30గంటలకు వైదోనివంపు గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

## పోలీసుల స్పెషల్ డ్రైవ్..16 వాహనాలు సీజ్

హుజూర్నగర్, మే 24(విజన్ ఆంధ్ర ):



హుజూర్నగర్ పట్టణంలో పోలీసులు శనివారం రాత్రి వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలను గుర్తించేందుకు పట్టణ కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో 'స్పెషల్ డ్రైవ్' నిర్వహించారు.జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు పట్టణ ఎస్సై నరేష్ తెలిపారు. సరైన నంబర్ ప్లేట్లు లేని 16 ద్విచక్ర వాహనాలను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి వాహనానికి స్పష్టమైన నంబర్ ప్లేట్ ఉండటం తప్పనిసరి అని స్పష్టం చేశారు. నంబర్ ప్లేట్ లేకపోవడం వల్ల నేరాలు జరిగినప్పుడు వాహనాలను గుర్తించడం కష్టమవుతుందని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## యాదగిరీశున్ని దర్శించుకున్న చింతల వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు

బీబీనగర్, మే 24 ( విజన్ ఆంధ్ర )



బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు చింతల అర్చన – వెంకటేశ్వర్ రెడ్డి దంపతులవివాహ వార్షికోత్సవ సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం వేద పండితులతో ఆశీర్వాదాలు తీసుకోడం జరిగింది.

## ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమీక్ష సమావేశం

నకిరేకల్ మే 24(విజన్ ఆంధ్ర ):



నకిరేకల్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో కేతపల్లి, నకిరేకల్, కట్టంగూర్ మండలాలకు సంబంధించిన ధాన్యం కొనుగోలు అంశంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి పాల్గొన్న నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు మండలాల్లో, మొత్తం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికి 23 సెంటర్లలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు.ఈ నెల 28వ తేదీలోపు మిగిలిన అన్ని సెంటర్లలో వడ్ల కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు గడువు విధించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఉద్యోగ పత్రం అందుకున్న మహేష్

పెన్ పహాడ్, మే 25 ( విజన్ ఆంధ్ర):




మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన యువకుడు పేర్ల మహేష్ ఇప్పటికే బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఉద్యోగం సాధించి గ్రామానికి గుర్తింపు తీసుకువచ్చారు. తాజాగా సికింద్రాబాద్‌లోని రైల్ కళారంగ్‌లో నిర్వహించిన 19వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కేంద్ర బొగ్గు ఒ గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం విశేషంగా నిలిచింది.దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో నిర్వహించిన ఈ మెగా రిక్రూట్‌మెంట్‌లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా అభ్యర్థులను ఉద్దేశించి ప్రసంగించారు..గ్రామీణ నేపథ్యం నుండి వచ్చి వరుస విజయాలు సాధిస్తున్న మహేష్ ప్రతిభపై సింగారెడ్డి పాలెం గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. పట్టుదలతో కృషి చేస్తే గ్రామీణ యువత కూడా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని మహేష్ నిరూపించాడని పలువురు అభినందించారు.

## దాసు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..

పాలకవీడు మే24 (విజన్ ఆంధ్ర)



సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం బోత్తల పాలెం గ్రామానికి చెందిన పోలకట్ల దాసు హార్ట్ ఎటాక్ తో మరణించడంతో మృతదేహానికి మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. పోలకట్ల దాసు యువకుడని ఆయన కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేశాడని అన్నారు. అనంతరం ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

## చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం: ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల మే 24 (విజన్ ఆంధ్ర ):



చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు.నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, పెద్దకాపర్తి, గుండ్రాంపల్లి, సుంకేనపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నల్గొండ జిల్లా డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస్ నేతతో ఆయన కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లారీల రవాణా, హమాలీల అందుబాటు మరియు ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం పరిమాణంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతన్నలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఏం విజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న,సర్పంచులు ఆవుల సునీత,భాను శ్రీ,నాయకులు ఎస్కే ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## ఈనెల 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు

## మహిళా సంఘాలకు రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు: మంత్రి సీతక్క





ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే 24,(విజన్ ఆంధ్ర)

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మహిళా ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. ఆదివారం ఆమె హైదరాబాద్ నుండి మహిళా వారోత్సవంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నదని తెలిపారు.మహిళా వారోత్సవం సందర్భంగా వివో భవనాలు, అంగన్‌వాడీ భవనాల ప్రారంభోత్సవాలు చేపట్టాలని సూచించారు .సెర్ప్ ద్వారా 300 మంది మహిళలకు రుణాలు అందించనున్నామని, స్త్రీ నిధి ద్వారా రూ.20 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలని,మహిళా సంఘాలకు మరింత ఆర్థిక ప్రోత్సాహం అందించాలని అధికారులకు ఆదేశించారు.మహిళా వారోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డీఆర్డీవో శేఖర్ రెడ్డి,మెప్మా పీడీ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# కోదాడ పట్టణంలో మున్సిపల్ అధికారులు తనిఖీలు

## నిబంధనలు ఉల్లంఘించిన షాపులకు జరిమానాలు



కోదాడ, మే 24 (విజన్ ఆంధ్ర):

పట్టణంలో పరిశుభ్రత, ఆహార భద్రత నిబంధనల అమలుపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు పై చెత్త వేస్తున్న హాట్ చిప్స్ షాపు యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకుని రూ.2 వేల జరిమానా విధించారు. షాపు పరిసరాల్లో చెత్తను రోడ్డు పై వేయడం గుర్తించిన అధికారులు వెంటనే స్పందించి పెనాల్టీ విధించారు.అలాగే పట్టణంలోని ఎంఎస్ఆర్ మిల్క్ సెంటర్‌లో నిర్వహించిన తనిఖీల్లో గడువు ముగిసిన బిస్కెట్లు ప్యాకెట్లు గుర్తించారు. వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని షాపు యాజమాన్యానికి రూ.1000 జరిమానా విధించారు.గడువు ముగిసిన ఆహార పదార్థాల విక్రయం, రోడ్లపై చెత్త వేయడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ అధికారులు సానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్, రాజయ్య ,జవాన్ గురుస్వామి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడ హైవేపై ఘోర ప్రమాదం

## లారీని ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

## ఆరుగురికి తీవ్ర గాయాలు

## డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణమా..? ప్రయాణికుల ఆరోపణలు




కోదాడ,మే 24 (విజన్ ఆంధ్ర):

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పరిధిలోని జాతీయ రహదారి--65పై ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కాకినాడ నుంచి హైదరాబాద్ వైపు ప్రయాణిస్తున్న యోలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, ముందుగా వెళ్తున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావంతో బస్సు ముందుభాగం పూర్తిగా ధ్వంసమై, ప్రయాణికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి.ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 36 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనలో ఆరుగురు ప్రయాణి కులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారు నొప్పులతో విలవిల్లాడుతుండగా, మిగిలిన ప్రయాణికులు భయంతో బయటకు పరుగు లు తీశారు. ఘటన స్థలంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొం ది.బస్సు డ్రైవర్ నిద్రమత్తులో వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆరోపించారు.తెల్లవారుజామున వేళల్లో డ్రైవర్ అలసటకు గురై నియంత్రణ కోల్పోవడంతో బస్సు లారీని ఢీకొట్టిందని వారు తెలిపారు.సమాచారం అందుకున్న కోదాడ టౌన్ సీఐ శివశంకర్ నాయక్ తన సిబ్బందితో వెంటనే ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన ఆరుగురిని 108 అంబులెన్స్ ద్వారా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంతో జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా, పోలీసులు ప్రమాదానికి గురైన వాహనాలను రహదారి పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తెల్లవారుజామున ప్రయాణాల్లో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, అలసటతో వాహనాలు నడపడం ప్రాణాంతకమని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల అంజనేయులు గౌడ్. ఈ కార్యక్రమంలోకాసుల మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్,పంజాల గణేష్ గౌడ్,పంజాల లాలయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్యుల భవిష్యత్తు కార్యాచరణ కరపత్రం ఆవిష్కరణ..

సూర్యాపేట మే 24:(విజన్ ఆంధ్ర)



బెలిదే శ్రీనివాసును అత్యధిక ఓట్లతో గెలిపించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. ఆదివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రం రవి మహల్ లో బెలిదే శ్రీనివాసుకు మద్దతుగా ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో పట్టణ ఆర్యవైశ్యులకు కోసం భవిష్యత్తు కార్యాచరణ కరపత్రం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి బెలిదే శ్రీనివాసు కట్టుబడి పనిచేస్తున్నారని, పేద ఆర్యవైశ్య కుటుంబాల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే ఆలోచనతో ఉన్నారని అన్నారు. కర్మకాండ భవనం నిర్మాణం, అంబులెన్స్ సౌకర్యం, పేద కుటుంబాల వివాహాలకు సహాయం, ఉచిత ఫ్రీజర్ బాక్స్, భోజన సదుపాయం వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.పేద విద్యార్థులకు విద్యా సహాయం, ప్రతిభ కనబరిచిన వారికి సన్మానం, వ్యాపారులకు రుణ సదుపాయం, మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలనే సంకల్పంతో బెలిదే శ్రీనివాసు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వం అవసరమని, అందుకే బెలిదే శ్రీనివాసును అత్యధిక ఓట్లతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల సత్యనారాయణ, ఉప్పల శ్రావణ్, గుండ వెంకన్న,సోమ వెంకన్న, సోమ ప్రవీణ్, కందిబండ ఉమ మహేశ్వరరావు,రాచకొండ శ్రీనివాస్, ప్రవీణ్ మొరిశెట్టి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బరాఖత్ గూడెంలో ఘోర రోడ్డు ప్రమాదం..

## - రెండు బైకులు ఎదురెదురు ఢీ

## - ఇద్దరు యువకులు మృతి

## - ఒకరికి పరిస్థితి విషమం



మునగాల, మే24 (విజన్ ఆంధ్ర)

మునగాల మండలం బరాఖత్ గూడెంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.. స్థాని కు లు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి 7గంటల సమయంలో బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన నారగాని వెంకట కుమార్ గ్రామంలోని సర్వీస్ రోడ్డు గుండా గ్రామంలోకి వస్తుండగా, కోదాడ పట్టణానికి చెందిన అఖిల్, మణికంఠ, నాని లు బైకు పై కోదాడ వైపు వెళ్తూ గ్రామపంచాయతీ సమీపంలో యువకులు ప్రయాణిస్తున్న రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది .ప్రమాదం తీవ్రంగా ఉండటంతో గమనించిన స్థానికులు వెంటనే 108 సమాచారం అందించి కోదాడ కు తరలించారు.. కోదాడలో చికిత్స పొందుతూ మణికంఠ, వెంకట్ కుమార్ లు మృతి చెందారు, అఖిల్ కు తీవ్ర గాయాలు కావడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది స్టాలిన్, నరేశ్ లు తెలిపారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఈ ప్రమాదానికి కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు